రాగం :		తాళం :		గానం :
రచన : కలగ కృష్ణమోహన్		సంగీతం : కె. రామాచారి

# 52. నాలోన

ప ||	నాలోన ప్రవహించు సంగీతమా – నువ్వు
నాలోని భావాల ప్రతిరూపమా
ఆలాపనై...... మదిని ఆరాధనై
క్షణమైనా వీడని అనుబంధమా || నాలోన ||

చ ||1	మనసు కలిగినవేళ నన్ను అక్కునజేర్చి
మమతలు కురిపించు ఆకాశమా
మరులు ముసిరేవేళ నన్ను సందిటచేర్చి
మధువుల తేలించు మధుమాసమా || నాలోన ||

చ ||2	నా పెదవుల గుమ్మంలో అడుగిడి
స్వరకల్పనవై సాగే అంతర్యమా
నా అంతరాత్మవై నా అంతరంగాన
నిరతము వెలిగే చిరుదీపమా || నాలోన ||